# MISSION SAGAR: A major Milestone in India’s Engagement with IOR Countries

July 01, 2020

# మిషన్ సాగర్: ఐఓఆర్ దేశాలతో భారత్ సంబంధాల్లో మరో కీలక మైలురాయి

జూలై 01, 2020

‘మిషన్ సాగర్’లో భాగంగా హిందూ మహాసముద్రంలో మోహరించిన ఐఎన్ఎస్ కేసరి 55 రోజుల్లో 7,500 నాటికల్ మైల్స్ ప్రయాణించి జూన్ 28, 2020న భారత్‌కు తిరిగి వచ్చింది.

2. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని దేశాలకు కోవిడ్ -19 సాయమందించేందుకు చొరవ తీసుకున్న భారత్ మే 10, 2020న మిషన్ సాగర్ ప్రారంభించింది. ఈ మిషన్‌లో భాగంగా సముద్రంలో మన పొరుగు దేశాలైన మాల్దీవులు, మారిషస్, మడగాస్కర్, క్యామరోస్, సీషెల్స్‌ను ఐఎన్ఎస్ కేసరి విజయవంతంగా సందర్శించి కోవిడ్ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ఆ దేశాలకు సాయం అందించింది. భారత్ అందించిన ఈ మానవతా సాయంలో అత్యవసర ఆహార పదార్ధాలు, ఔషధాలు, ఆయుర్వేద మందులు సహా మారిషస్, క్యామరోస్ దేశాల్లో వైద్య సహాయ బృందాల (ఎంఎటీ) మోహరింపు కూడా ఉంది.

3. సాగర్- సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్ అన్న ప్రధాని దార్శనికతకు అనుగుణంగా హిందూ మహాసముద్ర

ప్రాంతంలోని దేశాలతో చేపట్టిన సంబంధాల్లో ప్రధాన మైలురాయి మిషన్ సాగర్.

4. రిపబ్లిక్ ఆఫ్ మాల్దీవ్స్, రిపబ్లిక్ ఆఫ్ మారిషస్, రిపబ్లిక్ ఆఫ్ మడగాస్కర్, యూనియన్ ఆఫ్ క్యామరోస్, రిపబ్లిక్ ఆఫ్ సీషెల్స్ ప్రభుత్వాలు అందించిన చేయూత, సంఘీభావానికి, ఈ మిషన్‌కు అవసరమైన రవాణా సౌకర్యాలు కల్పించడం సహా వారి ఆప్యాయ స్వాగతాలకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అభినందనలు తెలియజేస్తోంది.

**న్యూఢిల్లీ**
**జూలై 01, 2020**

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.